కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, సాన్ ఫ్రాన్సిస్కో

ప్రయోగాత్మక అభ్యర్థుల హక్కుల బిల్లు

క్రింది హక్కులు పరిశోధనా అధ్యయనంలో ఉండవలసిందిగా అడగబడిన ప్రతి వ్యక్తికి గల హక్కులు. ఒక ప్రయోగాత్మక అభ్యర్థిగా నాకు ఈ క్రింది హక్కులు కలవు:

1) అధ్యయనం దేనిని కనుగొనడానికి ప్రయత్నిస్తోంది అనే దాని గురించి తెలియజేయబడటం.

2) నాకు ఏమి జరుగుతుందో మరియు ప్రక్రియలు, ఔషధాలు లేదా సాధనాలు ఏవైనా ప్రామాణిక అభ్యాసంలో ఉపయోగించబడే వాటికి భిన్నమైనవా అనే దాని గురించి తెలియజేయబడటం.

3) పరిశోధనా ఉద్దేశ్యాలకై నాకు జరిగే వాటి యొక్క తరచు మరియు/లేదా ముఖ్యమైన అపాయాలు, దుష్ప్రభావాలు లేదా అసౌకర్యాల గురించి తెలియజేయబడటం.

4) పాల్గొనడం వలన నేను ఏవైనా ప్రయోజనాన్ని ఆశించవచ్చా మరియు, అలాగైతే, ప్రయోజనం ఏమై ఉండొచ్చు అనే దాని గురించి తెలియజేయబడటం.

5) నాకు గల ఇతర ఎంపికల గురించి మరియు అవి అధ్యయనంలో ఉండటం కంటే ఏ విధంగా మెరుగై ఉండవచ్చు లేదా హీనమై ఉండవచ్చు అనే దాని గురించి తెలియజేయబడటం.

6) చేరేందుకు అంగీకరించే పూర్వం మరియు అధ్యయనం కోర్సు రెండు సమయాల్లోనూ అధ్యయనంతో ప్రమేయంగల ఏవైనా ప్రశ్నలు అడిగేందుకు అనుమతించబడటం

7) ఏవైనా సంక్లిష్ట సమస్యలు తలెత్తినట్లయితే ఏ రకమైన వైద్య చికిత్స లభిస్తుంది అనే దాని గురించి తెలియజేయబడటం.

8) అసలు పాల్గొనడానికే నిరాకరించేందుకు లేదా అధ్యయనం మొదలైన తర్వాత పాల్గొనడం గురించి నా మనస్సు మార్చుకునేందుకు. నేను అధ్యయనం లో లేకపోయినట్లయితే నేను అందుకుని ఉండే సంరక్షణకు నా హక్కును ఈ నిర్ణయం ప్రభావితం చేయదు.

9) సంతకం చేయబడిన మరియు తేదీ వేయబడిన సమ్మతి ఫారం యొక్క ప్రతిని అందుకునేందుకు.

10) అధ్యయనం లో ఉండేందుకు నేను అంగీకరించదలిచానా అనే విషయం పరిగణించేటప్పుడు ఒత్తిడి లేకుండా ఉండేందుకు

---

నాకు ఇతర ప్రశ్నలున్నట్లయితే, నేను పరిశోధకుని లేదా పరిశోధనా సహాయకుని అడగాలి. అదనంగా, పరిశోధనా ప్రాజెక్టుల్లో వాలంటీర్ల పరిరక్షణ గురించి ప్రమేయం గల మానవ పరిశోధన పై కమిటీని నేను సంప్రదించవచ్చు. ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు, సోమవారం నుండి శుక్రవారం వరకు (415) 476-1814 కు కాల్ చేయడం ద్వారా, లేదా కమిటీ ఆన్ హ్యూమన్ రిసర్చ్, బాక్స్ 0962, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, సాన్ ఫ్రాన్సిస్కో, సిఎ 94143 కు వ్రాయడం ద్వారా నేను కమిటీ కార్యాలయాన్ని చేరవచ్చు.

అనువాదాలపై మరింత సమాచారం కోసం 476-1814 ను కాల్ చేయండి.

**Researchers**: If using the "short form" method of consent, affirm the following and obtain the signatures below:

The elements of consent were presented orally on __________________(date).

_______________________________________ _______________________________________ Subject Signature Witness Signature